జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 11-07-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 222 పేజీలు: 4 వెల: రూ.7

## అక్షరాస్యతలో ..

-తల్లిదండ్రులు, అధ్యాపకులు పిల్లల విద్యపై చర్చించాలి -ప్రపంచ స్థాయిలో తెలుగు జాతి ముందుండాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశం

-తల్లి పేరున ఒక మొక్క నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి -మహిళా కళాశాల క్రీడా మైదానం అభివృద్ధి చేస్తా

-తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వెల్లడి

# జిల్లా శతశాతం సాధించాలి



**శ్రీకాకుళం, జులై 10(వార్త):** విద్యార్థుల భవిష్యత్ నిర్ణయానికి ఇదే మంచి సమయమని కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. గురువారం స్థానిక మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ (తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశం) పి 2.0 సమావేశంలో ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుల్లో మంచి రిజల్ట్స్ రావాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుతో మమేకమైతేనే సాధ్యమన్నారు. అధ్యాపకులు బోధించే పాఠాలపై శ్రద్ధ వహించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. పిల్లలు ఏమి చేయాలి, ఏమి చదవాలి అనే అంశంపై దృష్టి సారించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పిల్లలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. పేరెంట్ టీచర్ మీటింగ్ కు వస్తే పిల్లల ఇష్టాలను చర్చించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచాన్ని శాసించే శక్తి మహిళల్లో ఉందన్నారు. ప్రపంచ స్థాయిలో తెలుగు జాతి ముందుండాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పిల్లలకు సమస్యలు ఉంటే అధ్యాపకులకు తెలియజేసిన నాడే వారి భవిష్యత్‌కు బంగారుబాటలు వేయొచ్చన్నారు. అమ్మ చదువుకున్న కళాశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. మహిళా కళాశాలకు మైదానాన్ని అభివృద్ధి చేసి క్రీడలు నా మహిళా మణులు క్రీడలు ఆడేందుకు ఏడాదిలో మౌలిక సదుపాయాలతో తయారు చేస్తామన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్‌తో మూడు భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కళాశాలను శుభ్రంగా ఉంచుకోవాలని, 1300 మంది ఉన్న ఈ కళాశాలను ఇంటిలా చూసుకోవాలని విద్యార్థులను కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ఏక్ పేర్ మాగీనామ్.. గ్రీన్ పాస్‌పోర్ట్ ఇప్పటికే ప్రారంభమైందని, తల్లి పేరున ఒక మొక్క నాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని సంరక్షించాలని, భవిష్యత్‌లో ఈ మొక్కలు ఎంతో మేలు కలుగజేస్తాయని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని, అందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నట్లు వివరించారు. కళాశాలల్లో గత ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ఆపివేస్తే మన విద్యాశాఖ మంత్రి మళ్లీ ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ చేశారని తెలిపారు. అక్షరాస్యతలో జిల్లా శతశాతం సాధించాలని పిలుపునిచ్చారు. గురువులందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.



**ఇంటర్ విద్యార్థుల భవిష్యత్‌కు దిక్సూచి : కలెక్టర్**

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్‌ను సూచిస్తుందన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదన్నారు.. సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వాసుపత్రిలో ఒన్ స్టాప్ సెంటర్‌లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. మహిళల కోసం పింక్ టాయిలెట్ ఏర్పాటు చేస్తామన్నారు.

**మంత్రుల సహకారంతో వసతులు : ఎమ్మెల్యే శంకర్**

శాసనసభ్యుడు గొండు శంకర్ మాట్లాడుతూ మహిళా కళాశాలలో సదుపాయాలపై కేంద్ర, రాష్ట్ర మంత్రులు దృష్టిలో పెట్టి కలెక్టర్‌తో చర్చిస్తే సుమారు కోటి రూపాయలు మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో మూడు భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో కేంద్ర మంత్రి చొరవతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. షైనింగ్ స్టార్స్‌ను గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందించినట్లు వివరించారు. పండగ వాతావరణంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందిని అభినందించారు. కింజరాపు రామ్మోహన్ నాయుడు తల్లి విజయమ్మ ఈ మహిళా కళాశాలలోనే చదువుకున్నట్లు గుర్తు చేశారు.

రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పీఎంజే బాబు మాట్లాడుతూ కళాశాలకు సభావేదిక నిర్మించాలని కేంద్ర మంత్రిని కోరారు. అనంతరం డ్రగ్స్‌తో కలిగే దుష్పరిమాణాలపై ప్లకార్డులు ప్రదర్శించారు.

**ప్రతిభా అవార్డుల అందజేత**

ఇంటర్ విద్యార్థులు మధులత, ఇలియానా, భూదేవిలకు ప్రతిభా అవార్డులను అందజేశారు. అంతకుముందు షైనింగ్ స్టార్ తో మాట్లాడించారు.

**షైనింగ్ స్టార్స్ వీరే..**

**ఇంటర్ సెకండియర్ లీవ్ విద్యార్థులు**

ప్రత్యూష, పూజిత, ఎస్. లోకేశ్వరి, సమీర, కె. జ్యోత్స్న,

ఇంటర్ మొదటి సంవత్సరంలో అధిక మార్కులు సాధించిన ఈశ్వరి, అల్లాడ పద్మ, కలగ అంజలి, ఎ. కల్పన, పి. ఇలియానా.

కార్యక్రమంలో ఆర్డీఓ కె.సాయిప్రత్యూష, బీఆర్‌ఆర్ వంశధార చైర్మన్ అరవల రవి, ప్రిన్సిపాల్ మొదలవలస కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ సక్కర అన్నపూర్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య కేంద్రాలు మెరుగ్గా పనిచేయాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా**

**-జీజీహెచ్, జెమ్స్ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు**

**-వన్‌స్టాప్ కేంద్రాల పర్యవేక్షణ**




**శ్రీకాకుళం, జులై 10(వార్త):** జిల్లాలో అధిక సంఖ్యలో నమోదవుతున్న మానసిక రోగుల ఆరోగ్య సమస్యలు, చికిత్సపై వైద్యులు మరింత చొరవ చూపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం ఆయన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి కె.హరిబాబు నేతృత్వంలో స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) బలగ, రాగోలు జెమ్స్ ఆసుపత్రులను ఆకస్మికంగా సందర్శించారు.

జీజీహెచ్‌లో మానసిక వ్యాధిగ్రస్తులతో స్వయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మానసిక ఆరోగ్య చికిత్సలకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని వైద్యులకు సూచించారు. సైకియాట్రిస్ట్‌తో పాటు వైద్య సిబ్బందితో చర్చించి పౌష్టికాహార సరఫరా, చికిత్సా విధానాలపై సమీక్షించారు. రోగులలో ఆత్మస్థైర్యం, మానసిక స్థిరత్వం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని వన్‌స్టాప్ సెంటర్‌ను పరిశీలించారు. 18 ఏళ్ల లోపు బాలికలు గర్భవతులుగా ఆసుపత్రికి వచ్చినప్పుడు వాటిని గుర్తించడంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టానికి సంబంధించిన విషయాలను కూడా అధికారులకు వివరించి, వాటిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.

రాగోలు జెమ్స్ ఆసుపత్రిలో కూడా ఆయన పర్యటించి మానసిక రోగుల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అనిత, జేడీ అడ్మిన్ బి.రాజశేఖర్‌రెడ్డి, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డి.పార్వతి, సైకియాట్రిస్టులు డీవీ పద్మ, ఆర్‌వీఆర్ అభినయ, డి.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుడా@ఇచ్ఛాపురం

**-మాస్టర్ ప్లాన్ పరిధిలోకి పలు గ్రామాలు**




**ఇచ్ఛాపురం, జులై 10(వార్త):** శ్రీకాకుళం పట్టణాభివృద్ధి సంస్థ ( సుడా) మాస్టర్ ప్లాన్ అభివృద్ధిలో భాగంగా ఇచ్ఛాపురం మున్సిపాలిటీ తో పాటు మండలంలో పలు రెవెన్యూ గ్రామాలను సుడా పరిధిలోకి తీసుకు వస్తూ ముసాయిదాను సుడా వైస్ చైర్మన్, జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహమ్మద్ ఖాన్ విడుదల చేశారని టౌన్ ప్లానింగ్ అధికారి ఎస్.వినయ్‌ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేదారిపురం, మునిభద్ర, మండపల్లి, తేలుకుంచి రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. వెబ్‌సైట్‌లో, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మ్యాప్ అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఆగస్ట్ 4 లోగా అభ్యంతరాలు, సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. ఆ గ్రామాలకు ప్లానింగ్ విధానం ఒకేలా ఉంటుందన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం

## 14న మెగా జాబ్ మేళా



**శ్రీకాకుళం, జులై 10(వార్త):** నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 14న ఉదయం 9 గంటల నుంచి జాబ్‌మేళా నిర్వహించనున్నారని తెలిపారు. ఈ మేళాకు శ్రీనిధి బీపీఓ, మేన్కైండ్ ఫార్మా, బంధన్ బ్యాంకు, తోషిబా, డైకిన్, డీ మార్ట్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరువుతున్నారన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీఫార్మసీ చదివి 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగులు (యువతీ, యువకులు)అర్హులని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో కలిసి ఉదయం 9 గంటలకు మేళా ప్రాంగణానికి రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9704960160, 9550967353 నంబర్లలో

# ఒడిశా సరిహద్దు గిరిజన గ్రామాల సమస్యలు పరిష్కరించాలి



**మందస, జులై 10(వార్త):** ఆంధ్రా-ఒరిస్సా సరిహద్దు గిరిజన గ్రామాల సమస్యలు పరిష్కరించాలని గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం మందస మండల అధ్యక్ష, కార్యదర్శులు సవర గురునాథ్, సవర పాల్గొనరావు డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాల సరిహద్దు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మందస తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆదివాసి గిరిజనులు ధర్నా నిర్వహించారు. ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.మోహన్ రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మందస మండలంలోని సాబ కోట, చీపి, బుడార్ సింగి పంచాయతీ పరిధిలోగల మాణిక్య పట్నం, మధ్యకళ్లు దాల్సరి, కొండ మేర , గుడ్డి కోల గ్రామాలలో గిరిజనులు తరతరాలుగా స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నామని వారన్నారు. ఒరిస్సా గ్రామాలు ఆంధ్ర ప్రాంతంలో నిర్మిస్తూ ఈ సరిహద్దు గ్రామాల్లోని భూములను, చెరువులను, స్మశానాలను, పంట కాలువలను, రోడ్డులను ఒరిస్సా ప్రభుత్వం అండతో ఆక్రమించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాణిక్యపట్నం అంగన్వాడి కేంద్రానికి ఒరిస్సా అధికారులు తాళం వేశారని దానిని ప్రశ్నించినందుకు గురునాథ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి ఒడిస్సా ప్రభుత్వం జైల్లో నిర్బంధించిందని వారన్నారు. మాణిక్య పట్నం మీదుగా ఒరిస్సా వాళ్లు వే సే రోడ్డు వలన పంట కాలవలు పాడైపోతే జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయిందని ఆఖరికి ఆ గ్రామాల రైతులు చందాలు వేసుకొని కాలువ నిర్మాణం చేసుకున్నారని వారన్నారు. మాణిక్యపట్నం, గుడ్డి కోలా, మధ్య కళ్ళు పూర్తిగా ఒరిస్సా గ్రామాలని అనేకసార్లు ఒరిస్సా అధికారులు బెదిరిస్తున్నారు. దాల్సరి గ్రామంలో మన ప్రభుత్వం గిరిజనులకు పట్టాలి ఇచ్చిన భూములపై ఒరిస్సా ప్రభుత్వం ఫారెస్ట్ ఆఫీసు, కమ్యూనిటీ హాల్ నిర్మించుకొని ఆక్రమించుకున్నారు . కొండమేర గ్రామంలోని గిరిజనుల భూములను చెరువును కూడా ఆక్రమించుకున్నారు. ఈ విధంగా ఒరిస్సా ప్రభుత్వం, అధికారులు ఆంధ్రాలో ఉన్న గిరిజన భూములను ఆక్రమించుకుంటుంటే మన అధికారులు నిమ్మక నీరెత్తినట్లు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర గవర్నమెంట్ వారు వేసిన రోడ్డుపై ఒరిస్సా ప్రభుత్వం రోడ్లు వేస్తూ మొత్తం ప్రాంతం ఒరిస్సాదని ఆంధ్రలో ఉన్నవారు ఖాళీ చేయాలని చెప్తున్నారు. ఈ గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ఆగిపోతున్నాయి .మౌలిక వసతులు ,కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజనుల సాగులో ఉన్న భూములను ఆక్రమించుకుంటున్న గిరిజన యాత్రలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తూ తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ ధర్నాకి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే మోహన్ రావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల. అజయ్ కుమార్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి యన్ .గణపతి ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సవర. కైలాస్, సవర తుంబేస్ ,సవర ,.వాసు రైతు సంఘం మండల కార్యదర్శి మట్ట. ధర్మారావు, కేశవరావు ,దుర్యోధన, కూర్మారావుదితరులు పాల్గొన్నారు.

# కలశ యాత్రకు ఘన స్వాగతం



**ఇచ్ఛాపురం, జులై 10(వార్త):** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరుగుచున్న రెజంగ్లా పవిత్ర కలశ యాత్రకు గురువారం స్థానిక ఏ ఎస్ పేట లో యాదవ పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహా సభ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మహేశ్వరి యాదవ్ మాట్లాడుతూ అహిర్ రెజ్మెంట్ తిరిగి పునః ప్రారంభించాలని అందుకు గాను దేశం మొత్తం లక్ష కిలోమీటర్లు కలశ యాత్ర చేపట్టి ఈ ఏప్రిల్ లో బీహార్ ప్రారంభించి ఝార?ండ్ పశ్చిమ బెంగాల్ ఒడిస్సా మీదగా వచ్చి నేడు ఆంధ్ర లో అడుగు పెడుతున్న సందర్భంలో స్థానిక యాదవులు మాకు ఘన స్వాగతం పలకడం తో పాటు అఖిల భారత యాదవ మహా సభ సింబల్ ను విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా మరియు ఎంతో ఉత్సహంగా ఉందని తెలిపారు. సెక్రెటరీ జనరల్ ఆంజనేయమూర్తి యాదవ్ మాట్లాడుతూ ఈ యాత్ర నేడు కంచిలి, పలాస నరసన్నపేట శ్రీకాకుళం మీదగా ప్రయాణించి చివరికి విజయనగరం చేరుకుంటామని చివరిగా తిరుపతి తమిళనాడు బోర్డర్ లో ఆంధ్ర లో ముగుస్తుందని తెలిపారు.కాగా ఈ కార్యక్రమం నవంబర్ 18 న ఢిల్లీ లో ముగిపు కార్యక్రమం జరగ నున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర పోగ్రామ్ కన్వీనర్ బి. దత్తాత్రేయ యాదవ్, మహిళా అధ్యక్షురాలు నాగ మల్లేశ్వరి,నియోజకవర్గ కన్వీనర్ కోట రామారావు, సాలిన ఢిల్లీ యాదవ్, పత్రి తవిటయ్య, బోరుభద్ర లోహిదాస్ బొండడా మహేష్, కురయ్య పాల్గొన్నారు.

# వేధింపులపై మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**-టౌన్ డీఎస్పీ వివేకానంద**



**శ్రీకాకుళం(రణస్థలం), జులై 10(వార్త):** సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మహిళ వేదింపులు పై మహిళ ఉద్యోగస్తులు అప్రమత్తంగా ఉండాలి అని శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ సిహెచ్ వివేకానంద తెలిపారు. గురువారం రణస్థలం మండలం పైడి భీమవరం డా.రెడ్డి లేబరేటరిస్ కంపెనీలో నారీ శక్తి అనే కార్యక్రమంలో భాగంగా మహిళా భద్రత, మహిళల పై జరుగుతున్న దాడులు, గృహ హింస, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వేధింపులు, శక్తి యాప్ ఉపయోగం, మహిళ రక్షణకు గల చట్టాలు, సురక్ష క్యూ ఆర్ కోడ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి వివేకానంద మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి మహిళలు సురక్షిత ప్రయాణం కొరకు ఆటోలకు సురక్ష క్యూ ఆర్ కోడ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చారని, ఈ సురక్ష యాప్ ద్వారా ఆటోలో ప్రయాణం చేసేటప్పుడు ఎటువంటి ఆపద,అత్యవసర పరిస్థితులలో క్యూ ఆర్ స్కాన్ చేయడం ద్వారా ఆటో, డ్రైవర్,యాజమాన్యం యొక్క పూర్తి వివరాలు, వెళ్లే రూటు తదితర వివరాలు అందుబాటులోకి వచ్చి ఆపద నుంచి రక్షించుకోవడానికి చాల ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఇటీవల కాలంలో సామాజిక మాధ్యమాల్ ద్వారా మహిళలను సైబర్ నేరగాళ్లు సిఐడి,కస్టమ్స్ ఇతర ప్రభుత్వ విభాగాల పేర్లు తో నమ్మబలికి డిజిటల్ అరెస్టులు ఇతర కారణాలు చెప్పి మహిళ ఉద్యోగస్తులను మోసాలు చేస్తున్నారని తెలిపారు. చదువుకున్న వారు ఎక్కువగా సైబర్ నేరగాళ్లు వలలో పడి మోసపోతున్నారని కావున ప్రతి ఒక్కరు సైబరు మోసాలపై అవగాహన అప్రమత్తం కలిగి ఉండాలని తెలిపారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. శక్తి యాప్ ప్రయోజనాలు అవశ్యకత గురించి వివరించారు. మహిళ రక్షణకు గల చట్టాలు, సోషల్ మీడియాలో డిజిటల్ అరెస్టు, అసభ్యకరమైన పోస్టులు, ఫోటో మార్ఫింగ్, టెలిగ్రామ్ ,అనధికార సందేశాలు ఫోన్ కాల్ కు స్పందించ ఉండాలని, వాటిపై అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.ఆర్ పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం అవతారం, ఎస్ఐ ఎస్.చిరంజీవి రెడ్డి లేబరేటరీ కంపెనీ యాజమాన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు పలువురి ఎంపిక

**శ్రీకాకుళం, జులై 10(వార్త):** జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ పోటీలను గురువారం ఉదయం స్థానిక కోడి రామ్మూర్తి స్టేడియం నందు చీఫ్ కోచ్ శ్రీధర్ ప్రారంభించారు. ఈ పోటీల్లో పీకే దుర్గాప్రసాద్, జి.శంకర్‌నారాయణ, కేఎస్ కుమార్, కె.వరుణ్‌తేజ, బి.దేవన్‌కుమార్, ఎమ్మెస్ ప్రకాష్, ఎం.సూర్యతేజ, డి.సత్య తేజస్విని, బీఎస్ఎస్ రాణి ఎంపికైనట్లు సీనియర్ కోచ్ ఉమామహేశ్వరరావు తెలిపారు. వీరు ఈనెల 12, 13 తేదీల్లో విశాఖపట్నం రైల్వే స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని బాక్సింగ్ సెక్రటరీ బీఏ లక్ష్మణ్‌దేవ్ తెలిపారు.

## చిన్నారులకు అన్యాయం చేయొద్దు



**మందస, జులై 10(వార్త):** కిల్లోయిలో గల యూపీ స్కూల్ ను ఎత్తి వేయ వద్దని, విద్యార్థులకు అన్యాయం చేయవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఆరు, ఏడు తరగతులను ఎత్తివేయడానికి అధికారులు నిర్ణయించడం సరికాదని వారు హెచ్ఎం ఎస్.అమ్మినాయుడు ద్వారా డీఈఓ, ఎంఈఓ, అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఎత్తి వేసిన తరగతులను పునఃప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మజ్జి కుమార్ చంద్ర, లక్ష్మిగౌడ, మజ్జి సింహాచలం, మజ్జి పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధమ్మతల్లి ఉత్సవం



**మందస, జులై 10(వార్త):** మూలిపాడులో సర్పంచ్ గుసిరి వెంకటరావు ఆధ్వర్యంలో గాందెమ్మతల్లి ఉత్సవం, చల్లదనం జరిగింది. ఆచార, సంప్రదాయాలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. మేళ, తాళాలు మంగళ, వాయిద్యాలతో, పూర్ణకుంభాలతో ఊరేగింపు నిర్వహించారు. కాళికానృత్యంతో యువత కేరింతల నడుమ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మేళ, తాళాలు మధ్య మహిళలు ముగ్రాటలతో అమ్మవార్లకు ఊరేగింపు చేశారు. యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా తయారు చేసిన గజముద్దలను బుట్టల్లో పెట్టి, గుడికి వెళ్లి, పసుపునీళ్లతో చల్లదనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరావు, గ్రామపెద్దలు బొందల వెంకటరావు, పిట్ట భీమారావు, తెలుకుల చక్రపాణి, ఎలుమల రాజారావు, గుసిరి నాగేశ్వరరావు, పుప్పాల గంగాధరరావు, బైలాడుచైనీ, తెలుకుల నాగేశ్వరరావు, దట్టి దుదిష్టి, నీలయ్య, చెల్లూరి పితాంబరం, సీహెచ్ లోకేష్, పుప్పాల కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు

**ఇచ్ఛాపురం, జులై 10(వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్ఛాపురం నందు కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ గా పనిచేస్తున్న కె. శ్రీనివాసరావు ను కళాశాల ప్రిన్సిపాల్ గా పూర్తి అదనపు భాద్యతలు తో నియమించారు.లను ఆదేశాలు మేరకు భాద్యతలుస్వీకరిచారు. రబిన్ కుమార్ పాడీ ఉద్యోగం విరమణ అనంతరం కమీషనర్ నారాయణ భరత్ గుప్తా ఆదేశాలు మేరకు ప్రిన్సిపాల్ భాద్యతలు స్వీకరించారు.కళాశాల అభివృద్ధి కి తన వంతు సహకారం అందిస్తానని విద్యార్థుల అన్ని వేళల అందుబాటులో ఉండి వారి కెరీర్ చక్కదిద్దుటకు కృషి చేస్తానని తెలిపారు. కళాశాల అధ్యాపకులు దుర్యోధన, శివకుమార్, సీతమ్మ, నాగేశ్వరరావు, సంతోషకుమార్, బృందావనం రాధ, వరప్రసాద్, రాజేంద్ర త్రిపాఠీ, మోహనరావు, లోకేష్, ఈశ్వరరావు అభినందనలు తెలిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అందరి సహకారంతో విజయం



**మందస, జులై 10(వార్త):** బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీపై నిర్వహించిన కార్యక్రమం అందరి సహాయ, సహకారాలతో విజయవంతమైందని వైకాపా మండల అధ్యక్షుడు దల్లి జానకిరెడ్డి అన్నారు.

కూటమి ప్రభుత్వ మోసాలపై కార్యకర్తలను అవగాహన కలిగించేందుకు పలాస నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంనకు మందస మండలం నుండి అత్యధిక సంఖ్యలో, హాజరై సమావేశం విజయవంతం చేశారన్నారు.

ఈ సందర్భంగా ఆయన నాయకులకు, కార్యకర్తలకు, యువనాయకులకు, యువతకు, పార్టీ శ్రేణులకు అందరికీ ధన్యవాదములు తెలిపారు.



## సర్వే సిబ్బంది అడ్డుకున్న రైతులు

**మందస, జులై 10(వార్త):** ఉద్దానంలో కార్గో ఎయిర్పోర్టు నిర్మాణం సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది. భూసేకరణకు సర్వే సిబ్బంది మందస మండలంలోని రాంపురం పంచాయతీ సరిహద్దు ప్రాంతానికి చేరుకున్నారు. భూ సర్వేతో పాటు సోయిల్ టెస్ట్ లు కూడా వారు చేయనున్నట్టు రైతులకు తెలియడంతో ఆయా రైతులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తమ భూములను కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి ఇవ్వమని, సర్వే సిబ్బంది వెళ్లిపోయాలని రైతులు పేర్కొన్నారు. దీంతో చేసేది లేక సిబ్బంది వెనుతిరిగారు. రైతుల అనుమతి లేకుండా భూముల్లో సర్వే చేయడం ఏమిటని, ఉద్దానం పంట పొలాలపై ప్రభుత్వం, అధికారులు బలవంతపు సర్వేలు చేయడం దురదృష్టమని రైతులు అన్నారు.

## బాలిగాం పీఏసీఎస్ చైర్మన్‌గా 'లబ్బ'

**మందస, జులై 10(వార్త):** బాలిగాం పీఏసీఎస్ చైర్మన్‌గా లబ్బ రుద్రయ్య నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ వీరవిధేయుడైన రుద్రయ్య ఈ పదవి లభించడంపై పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఆయనకు అభినందనలు తెలిపారు. గౌతు కుటుంబంతో గల స్నేహ సంబంధాలు దృష్ట్యా రుద్రయ్యకు ఈ పదవి లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస నియోజకవర్గం శాసన సభ్యురాలు గౌతు శిరీషమ్మ మా అందరికి స్ఫూర్తి ప్రదాత అని, అన్నయ్యగా గౌతు శివాజీ, మా అందరిని వెన్నంటి ప్రోత్సహించిన పలాస నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త వెంకన్నచౌదరికి కృత్ఞతలు తెలిపారు. ఈ పదవి శ్రమకి తగిన గుర్తింపుగా భావిస్తున్నానని, విజయంలో వెన్నంటే ఉండి సహకరించిన మందస మండల టీడీపీ అధ్యక్షుడు దుర్యోధన, జీకే నాయుడుకు రుణపడి ఉంటానన్నారు. సొసైటీకి గౌరవం తీసుకుని వస్తానని పేర్కొన్నారు.



## విద్యాలయానికి పూర్వ విద్యార్థుల సాయం

**-రూ.65వేలు అందించిన 1983 బ్యాచ్**



**మందస, జులై 10(వార్త):** మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.. 125 సంవత్సరాల ఉత్సవాలకు సిద్ధమవుతోంది. శిథిలావస్థకు చేరుకున్న విద్యాలయం ముందు భవనాలను పూర్వ విద్యార్థులు, దాతల సాయంతో పునఃవైభవానికి సిద్ధమవుతోంది. ఈ నెల 19, 20 తేదీల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. పూర్వ విద్యార్థులు, దాతలు తమవంతు సాయం, విరాళాలు అందజేస్తున్నారు. దీనిలో భాగంగా 1983వ సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు రూ. 65వేలును మందస హైస్కూలు ఓల్డ్ బిల్డింగ్ రిస్టోరేషన్ ఫోరం ప్రతినిధులకు అందజేశారు. మోణంగి నాగేశ్వరరావు, కిల్లంశెట్టి లోకనాథం, కిల్లంశెట్టి నరేష్, బూరాడ రాజకుమార్, మట్ట రవికృష్ణ రూ. 10వేలు వంతున, వడ్డి సీతారాం రూ. 5వేలు, కొప్పిశెట్టి త్రినాథ్ రూ. 5వేలు, సీర నగేష్ రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో మందస హైస్కూలు ఓల్డ్ బిల్డింగ్ రిస్టోరేషన్ ఫోరం ప్రతినిధులు ప్రొ. పట్నాల మోహనరావుఆచారి, సిస్టు సోమనాథ్, ప్రభాకర్ పట్నాయక్ ఉన్నారు.

## దేవుడా వర్షం కురిపించు

**సరుబుజ్జిలి, జులై 10(వార్త):** సరుబుజ్జిలి మండలంలో కొన్ని రోజులు గా రైతు లు ప్రార్థన ఇది కోటి ఆశలతో ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేయగా వరుణదేవుడు ముఖం చాటేశాడే గత నెల లో పద్దా తొలికరి చినుకులు తో రైతులు వరి, మొక్కజొన్న, పత్తి, కంది తదితర పంటలు సాగు చేశారు. కానీ తర్వాత వర్షాలు కరువయ్యాయి. ఆకాశంలో మబ్బులు ఉరుస్తున్నా.. వాన పడకపోవడంతో పొలంలో మొలకెత్తిన విత్తనాలు ఎండిపోతున్నాయి.





# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**పలాస, జులై 10(వార్త):** గురు పౌర్ణమి పురస్కరించుకొని శివాజీ నగర్ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మిక సద్గురువైన షిరిడి సాయికి అశేష భక్తజనం గురు వందనం సమర్పించుకున్నారు. పలాస పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు, షిరిడి సాయి సంస్థాన్ వ్యవస్థాపక ప్రధాన ధర్మకర్త దువ్వాడ శ్రీధర్ (బాబా) నేతృత్వంలో ఉదయం ఐదు గంటలకు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వాయునందన శర్మ ఆధ్వర్యంలో తొలుత వేద పఠనం , మూలమూర్తికి స్వప్న స తిరుమంజనం, ఆరాధన, సుదర్శన మూల గాయత్రి హోమం, నవ కలశ స్నాపనం, సహస్రనామార్చన, ధూప దీప నైవేద్య సమాప్తం చేశారు. తర్వాత షిరిడి సాయిబాబా కు విశేష పంచామృత అభిషేకాలతో పాటు అనేకమంది సాయి భక్తులచే సాయి సత్య వ్రతం నిర్వహించారు. ఆవు పాలతో, పవిత్ర జనాలతో.. అష్టోత్తర కలశాభిషేకం, తులసి పూజ నిర్వహించారు. వివిధ రకాల పిండి వంటలతో బాబాకు ప్రత్యేక నివేదన, పంచ హారతులు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి ఈ ఏడాది విశేషాలంకారాలు చేశారు. బాబాకు ప్రత్యేక సింహాసనం, మకర తోరణాలతో అలంకరించారు. పూలంగి సేవ, మధ్యాహ్నం కాకడ హారతి నిర్వహించి, వేలాదిగా తరలివచ్చిన భక్తులకు మహా అన్నదాన సమారాధన చేపట్టారు. గురు పౌర్ణమి సందర్భంగా శివాజీ నగర్ షిరిడి సాయి నాధుని పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి భావంతో మానసిక ప్రశాంతత స్థిరమైన ఆలోచనలు సాధ్యమన్నారు. గురువు పదానికి నిజమైన అర్థం తెలిపిన ఎందరో మహనీయులు వ్యాసభగవానుడు, షిరిడి సాయి నాధుడు, గౌతమ బుద్ధుడు పేర్లు చెప్పుకోవచ్చు అన్నారు. శ్రీ సాయినాధుని గుణగణాల్లో నిరాడంబరత చాలా ముఖ్యమైందని, ఆ విషయాన్ని బాబా జీవన విధానం మనకు మార్గదర్శకమన్నారు. సాయిబాబా ఆదర్శ ప్రాయుడైన సద్గురువుగా జీవించి సమాజానికి తన జీవితాన్ని ఒక సందేశంగా ఇచ్చి వెళ్లారని, దాన్ని మనం అందిపుచ్చుకోవాలన్నారు. షిరిడి సాయి బాబాని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, శిష్ట కరణాల సంక్షేమ సంఘం ప్రతినిధి డబ్బిరు నాగు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వర రావు, వైసిపి నేతలు వల్లభ వైకుంఠరావు, గొర్ల వేణు, మరడ భాస్కర్ రెడ్డి, దువ్వాడ నవీన్ చౌదరి, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మహిళా నాయకురాలు బద్రి సీతమ్మ యాదవ్, జిన గ రామ్ నరేష్ యాదవ్, కూన హేమాచలం, దువ్వాడ అమ్మాజిరావ్, కళ్యాణం శంకర్, డొక్కరి రాజారావు, ఉదయ్, పిన్నింటి కాళీ, బాలయ్య, తలాసు ప్రదీప్ పాల్గొన్నారు.



**పలాస, జులై 10(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వ్యాస పూర్ణిమ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే. వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ"వ్యాస మహర్షి వేదాలను సంకలనం చేసి అష్టాదశ పురాణాలుగా రూపాంతరం చేశారు. ఈపురాణాలు భగవంతుడిని చేరే మార్గాన్ని మనకు చూపిస్తున్నాయని, ఆయన రచించిన మహాభారతం కూడా మన సాంస్కృతిక ధరోహరంగా నిలిచింది," అని తెలిపారు. విద్యార్థులు వ్యాస మహర్షిని పూజించడం ద్వారా గురు బలం లభించుతుందని ఆమె సూచించారు. విద్యాభివృద్ధి కోసం దక్షిణామూర్తి స్తోత్రాన్ని పఠించి, దత్తాత్రేయుని పూజించడం వల్ల విద్యాబుద్ధులు పెరుగుతాయని చెప్పారు. అనంతరం పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జులై 10(వార్త):** పురుషోత్తపురం పుష్పగిరి సాయి మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా చిన్న గురుస్వామి భరతనాట్యం ట్రూప్ తమ డాన్సులతో అలరించారు. మరియు మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం జరిగింది యధావిధిగా సాయి భజన మండలి చేత సాయంత్రం భజన కార్యక్రమం జరిగింది.విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. హారతులు అందించారు. తిరువీధి కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**మందస, జులై 10(వార్త):** మందసలోని శ్రీషిరిడి సాయి ధ్యానమందిరంలో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ 26 వార్షికోత్సవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా వైభవంగా నిర్వహించారు. శ్రీషిరిడిసాయి ధ్యానమందిరం వ్యవస్థాపకుడు గిన్ని తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకుడు కొమ్మాజోస్యుల సీతారామశర్మ(రవిసాయి) ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున ఓంకార సుప్రభాత తొలిహారతి, మంగళస్నానములు, క్షీరాభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వరపూజ, పుష్పాభిషేకం, బాబావారి అష్టోత్తర శతనామావళి జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో వెంటరాగా.. గిన్ని తిరుపతిరెడ్డి చేతుల మీదుగా పూర్ణకుంభంతో ఊరేగింపు, చావడి ఉత్సవం జరిగింది. మధ్యాహ్నం సుమారు 5వేల మందికి అన్నదానం నిర్వహించారు. మహేంద్ర కళామండలి సౌజన్యంతో జరిగిన సంగీతమాధురి గానకచేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. కళాకారులకు సన్మానించారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మందస మారుమోగింది. ఈ సందర్భంగా గురువులకు, అధికారులకు, ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు, సంఘసేవకులను గిన్ని తిరుపతిరెడ్డి ఘనంగా సన్మానించారు. శేజహారతితో కార్యక్రమాలు ముగించారు.



## విద్యుదాఘాతంతో బాలుడి మృతి



**మెళియాపుట్టి, జులై 10(వార్త):** విద్యుదాఘాతంతో బాలుడు మృతి చెందిన ఘటన మండలంలో వెలుగు చూసింది. గొప్పిలి గ్రామానికి చెందిన నౌగాపు మహేష్ (11) అనే బాలుడు ఇంటి మేడ పై ఆడుకుంటూ సబ్ స్టేషన్ నుంచి గ్రామానికి వచ్చే 11కేవీ తీగను పట్టడంతో ప్రమాదం సంభవించి అక్కడిక్కడే మృతి చెందినట్టుగా సమాచారం. బాలుడు మహేష్ స్థానిక మండల పరిషత్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడని తండ్రీ ఇటీవల నాలుగు నెలలు క్రితం నౌగాపు చంద్రరావు మరణించగా తల్లి లక్ష్మీ టైలరింగ్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుందని, మృతుడికి చెల్లెలు వర్షిణి మూడవ తరగతి చదువుతున్నట్టు తెలుస్తుంది. వరుస గత కొద్ది నెలలో భర్త, కుమారుడు, ఇలా మృత్యువాత పడడంతో తల్లి తోపాటు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## శ్రీకాకుళాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### -కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**గార, జులై 10(వార్త):** జిల్లాను దేశానికే, ప్రపంచానికే ఆదర్శంగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. వలసల జిల్లాగా పేరుపడ్డ శ్రీకాకుళం నుంచి ఇకపై ఎవరూ బయటకు వెళ్లకుండా ఇక్కడే పని చేసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం గార జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ డే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**నాన్న చదువుకున్న బడికి రావడం ఆనందం:**

"మా నాన్న, స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు గారు, ఇదే పాఠశాలలో చదువుకున్నారు. నేను ఇక్కడికి రావడానికి ఇదే ప్రధాన కారణం" అని రామ్మోహన్ నాయుడు భావోద్వేగంగా చెప్పారు.

**మెగా పేరెంట్ టీచర్ డే - భవిష్యత్తుకు బాట:**

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. మెగా పేరెంట్ టీచర్ డే ముఖ్య లక్ష్యం పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడమే అన్నారు. తల్లిదండ్రులు పాఠశాల సమావేశాలకు హాజరు కావాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ తన సొంత అనుభవంతో వివరించారు.

**2047 వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం:**

ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. 2047 వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మెరుగైన సమాజం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల పాత్ర కీలకమని తెలిపారు.

**తరగతి గదిలో కేంద్ర మంత్రి:**

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పదో తరగతి గదిలో విద్యార్థి గోపీచంద్, వారి తల్లి హైమావతి, ఉపాధ్యా యుడు తాళ్ల గిరిరాజుతో కలిసి ముచ్చటించారు. గోపీచంద్ హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్‌ను పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి నేషనల్ మెరిట్ అండ్ మీన్స్ స్కాలర్‌షిప్ కింద రూ. 12,000 వచ్చినట్లు తెలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య లీప్ యాప్‌లో విద్యార్థి, ఉపాధ్యాయునికి సంబంధించిన అన్ని వివరములు తెలుసుకోవచ్చని తెలియజేశారు. కేంద్ర మంత్రి లీప్ యాప్‌ను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మావతి పాఠశాల ప్రగతిని వివరించారు. గేదెల ప్రేమిక షైనింగ్ స్టార్‌గా ఎంపికై రూ. 20,000 పారితోషికాన్ని అందుకున్నట్లు, తల్లికి వందనం ద్వారా రూ. 15,000 అందుకున్నట్లు తెలియజేశారు.



# ఉల్లాసంగా..ఉత్సాహంగా..!

-ఆహ్లాదకర వాతావరణంలో ప్రతి పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు

-పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, నేతలు, అధికారులు

**సరుబుజ్జిలి, జులై 10(వార్త):** విద్యార్థులు పట్టుదల, కృషితో చదివితే జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోగలరని జలుమూరు జెడ్పీటీసీ విజయశాంతి అన్నారు. గురువారం కాకితాపల్లి హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ముఖ్యఅతిథి నంది వాడ గోవిందరావు మాట్లాడుతూ కార్పొరేట్‌కు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హైస్కూల్ చైర్మన్ అరసవల్లి సన్యాసిరావును పాఠశాల



అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**పలాస, జులై 10(వార్త):** చదువుల్లో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కీలక మని ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలాస ప్రధానోపాధ్యాయులు రవికుమార్ అధ్యక్షతన మెగా పిటిఎం గురువారం పాఠశాలలో నిర్వహించా రు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పిల్లలు బాధ్యతతో కూడిన విద్యను అవలంభించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో జి.వెంకటేష్, ఎమ్మార్వో కళ్యాణ్ చక్రవర్తి, విద్యాశాఖ అధికా రులు శ్రీనివాసరావు, సత్యం, పోలీసు, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని రాష్ట్ర శ్రీ శయన సభ్యులు బూర్ల కృష్ణంరాజు అన్నారు. గురువారం ఎం. పి. పి. ఎస్. జయకృష్ణాపురం పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తులసిరావు, పాఠశాల ఎస్. ఎం. సి. చైర్మన్ ఎం. రోజా, అంగన్వాడీ వర్కర్ చంద్రావతి, హెచ్ ఎం టి. వి. ఎస్. నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..**

పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశంలో ఏపీటీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, మున్సిపల్ ఛైర్మన్ బల్ల గిరిబాబు, ఎంఇఓ సత్యం, ప్రిన్సిపాల్ కె.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. తల్లిదండ్రులకు ఆటలు నిర్వహించి జ్ఞాపికలు అందించారు.

**మండస, జులై 10(వార్త):** విద్యతోనే సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని మందస తహసీల్దార్ మిస్క శ్రీకాంత్, ఎంపీడీఓ వై.వెంకటరమణ, ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. మందసలోని సూర్యోదయ స్కూల్లో డైరక్టర్ మోణంగి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మెగా పేరెంట్, టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాం˘శాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమా ణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ పిల్లి లోకేశ్వరరావు, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**పర్యవేక్షించిన స్పెషల్ ఆఫీసర్..**

పాఠశాలలలో విద్యార్థులు కొత్త యూనిఫామ్ దుస్తులతో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షిం చారు. బుడంబో గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీ లించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు, ఉపాధి హామీ పథకం ఏపీవో హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**మెళియాపుట్టి, జులై 10(వార్త):** కార్పొరేట్ సంస్థలకు దీటుగా విద్యార్థుల బంగారు భవితకు బాట వేస్తున్నామని మాజీ మండల అధ్యక్షుడు సలాన మోహన రావు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో పాల్గొని విద్యాభివృద్ధికి దోహదపడటం ఒక మంచి పరిణామమన్నారు. సమావేశంలో ప్రత్యేకధికారి, ఉద్యానవనశాఖ ఏడీ రామా రావు, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, మండల దేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, మాజీ ఏఎంసి ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాడుగుల రామా రావు, విద్యాశాఖ అధికారులు దేవేంద్ర రావు, పద్మనాభం, ఇతర శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థినులకు సన్మానం**

మెగా పేరెంట్ మీటింగ్‌లో భాగంగా గురువారం మెళియాపుట్టి, కోస మాల, వసుంధర గ్రామాలకు చెందిన అమృతవర్షిని, నీలాపు జ్యోత్స్న, పొట్నూ రు దివ్య ఐఐఐటీకి ఎంపికైన సందర్భంగా వారిని సన్మానించారు. పొట్నూరు దివ్యకు వైశ్య సంఘం తరఫున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మానం చేశారు.










**ఇచ్ఛాపురం, జులై 10(వార్త):** ఇచ్ఛాపురం లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రధానోపాధ్యాయుడు కె.సూర్యారావు , పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఆసి లతారెడ్డి , కో ఆప్షన్ సభ్యులు గౌరీశంకర్, ఇతర కమిటీ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, దాసరి రాజు, పిలక విజయ్, ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ వై.గౌరీశంకర్ పాల్గొన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అధ్యక్షులు డి.కృష్ణమూర్తి రెడ్డి, సెక్రటరీ డి.ఇందిరారెడ్డి బహుమతులను అందజేశారు. కోలాటం గురువు ధనుంజయ రెడ్డి ని సాలువని కప్పి పూలమాలతో సత్కరించారు నోడల్ ఆఫీసర్ గోవింద సాహు, స్కూల్ మేనేజర్ కే.సి. పూరి, ఉపాధ్యాయులు సురేఖ శంకర్, శ్రీధర్, రోజా, శాంతి, యశోద, జయలక్ష్మి, పార్వతి, ప్రమీల, సరోజిని సచివాలయం సిబ్బంది కనక రత్నం, ఆశ వర్కర్ సరోజినీ పాల్గొన్నారు

**జ్ఞాన భారతిలో..**

జ్ఞానభారతి సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కార్యదర్శి సీఈవో జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణ మూర్తి, ప్రిన్సిపాల్ రశీదా సుల్తానా పాల్గొన్నారు. నీలాపు పుట్టుగ స్కూల్లో మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీ రావు, పాయితారీ స్కూల్లో తెలుగుదేశం అధ్యక్షుడు లోపింటి పద్మనాభం, బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకరరావు, స్వర్ణభారతి స్కూల్లో కోఆర్డినేటర్ చాట్ల నీలిమా రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. టి.బరంపురం స్కూల్లో ఎంపిపి బోర పుష్ప పాల్గొన్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546